## బాధితుడికి పరామర్శ



నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి, జూన్ 19: మండలంలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం బాధితుడిని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## నేడు మండలకేంద్రానికి మంత్రి రాక

గోపాల్‌పేట, జూన్ 19 : మండల కేంద్రానికి మంగళవారం వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కోదండం సోమవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దూర ప్రాంతాల నుంచి చదువుకునేందుకు వచ్చే 8,9,10వ తరగతి విద్యార్థులకు ఉదయం 11:30 గంటలకు మంత్రి నిరంజన్‌రెడ్డి సైకిళ్లను పంపిణీ చేస్తారని తెలిపారు.

## రేవల్లి మండలానికి..

రేవలి, జూన్19 : మండలంలోని కేశంపేట, రేవల్లి, నాగపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేందుకు మంగళవారం మంత్రి నిరంజన్‌రెడ్డి వస్తున్నట్లు ఎంపీపీ సేనాపతి సోమవారం ప్రకటనలో తెలిపారు. కేశంపేటకు మధ్యాహ్నం 12.30 గంటలకు వస్తారని, అనంతరం రేవల్లి, నాగపూర్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలు పరిశీలించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జూన్ 19 : త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి నూతన ఓటర్ల వివరాలు పరిశీలించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో జిల్లాలోని బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లలతో సోమవారంకలెక్టర్ జూమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే 25 నుంచి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని ఈ నెల 23వ తేదీలోగా 100శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారి వివరాలను ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని, ఫారం 7 తో ఓటరు వయస్సులో అభ్యంతరాలు ఉంటే సరిచేయాలని, మృతిచెందిన వారి వివరాలను మరణ ధ్రువీకరణ పత్రం తీసుకొని సంబంధిత అధికారులతో ధ్రువీకరించి ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓటరు జాబితా పక్కాగా అమలు చేయాలని బీఎల్‌వోలకు, సూపర్‌వైజర్లకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో రాజేందర్‌గౌడ్, తాసీల్దార్లు, డిప్యూటీ తాసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పూర్తి చేయాలి

అమరచింత, జూన్ 19: మండలకేంద్రంలో బీఎల్‌వోలు ఇంటింటి సర్వేను మంగళవారంతో పూర్తిచేసి తప్పులు సరి చేసి నివేదికను అందజేయాలని తాసీల్దార్ షేక్‌చంద్‌పాషా ఆదేశించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు నెలల నుంచి జిల్లావ్యాప్తంగా బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేస్తున్నారని, ఇంటికి తాళం వేసిన ఇండ్ల సర్వే మిగిలిపోయిందని, మంగళవారం మరో సారి సర్వే చేసి నివేదికలను అందజేయాలని తాసీల్దార్ తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట



గోప్లాపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

పాన్‌గల్, జూన్ 19 : మండలంలోని గోప్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులతో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు అలివేలమ్మ, వెంకటమ్మ, బాలమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ-ప్రైమరీ స్కూల్ మాదిరిగా మెరుగైన విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు.



మత్స్య కళాశాలలో నిర్వహిస్తున్న హరితోత్సవం



వడ్డేవాటలో మొక్కలు నాటుతున్న జెడ్పీ వైస్ చైర్మన్, ఎంపీపీ

# పల్లెపల్లెనా హరితోత్సవం

- మొక్కలు నాటి నీరు పోసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కొత్తకోట, జూన్19: నాటిన మొక్కను సంరక్షించే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వడ్డేవాట గ్రామంతోపాటు పట్టణంలోని మున్సిపాలిటీలో విరివిగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, రైతు సంఘం నాయకుడు కొండారెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, కౌన్సిలర్లు కొండారెడ్డి, రాములుయాదవ్, పద్మాఅయ్యన్న, సంధ్యారవీందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఖాజామైనోద్దీన్, కోఆప్షన్ సభ్యులు సుజాత, వహీద్, భీంరెడ్డి పాల్గొన్నారు.

### హరిత తెలంగాణే సర్కారు లక్ష్యం

ఆత్మకూరు, జూన్ 19: రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చడమే సర్కారు లక్ష్యమని ఎంపీపీ బంగారు శ్రీనివాసులు పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. బాలకిష్టాపూర్ కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పీటీసీ శివరంజని, పీఏసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు నాటారు. మున్సిపాలిటీ కేంద్రంలో చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్ నేతృత్వంలో హరితోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, తాసీల్దార్ సింధూజ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీడీవో రవినారాయణ, ఆయా శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి నీరు పోశారు.

### రాబోయే తరాలకు బహుమతిగా ఇవ్వాలి

పెద్దమందడి, జూన్ 19: ప్రతి వ్యక్తి 6 మొక్కలు నాటి సంరక్షించి రాబోయే తరాలకు బహుమతిగా ఇవ్వాలని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. సోమవారం మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో 200 మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ జి.విద్య, బేబి రాణి, డాక్టర్ షహానాజ్, డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ గౌతమి, చంద్రశేఖర్, శ్రీనివాస్, భాగ్యశాలి, విద్యార్థులు పాల్గొన్నారు.

### పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరులో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మత్స్య కళాశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, మత్స్య కళాశాల అసోసియేట్ డీన్ నాగలక్ష్మి, కేజీబీవీ ప్రిన్స్‌పాల్ పద్మ, కౌన్సిలర్లు పార్వతి, సుమతి, సువర్ణ, రామకృష్ణ, గోపిబాబు, ఎల్లస్వామి, ఎల్లారెడ్డి, పద్మ, అశ్విని పాల్గొన్నారు.

### వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల, జూన్ 19 : హరితహారంతో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఎంపీపీ కమలేశ్వర్ రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో హరితహారం సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కతలప్ప, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిటీసీ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

### పర్యావరణాన్ని కాపాడుకుందాం

పాన్‌గల్, జూన్ 19 : ప్రతిఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ చక్రపాణి, డాక్టర్ శ్రీహరినాథ్‌రెడ్డి, ఎంపీవో రఘురాములు, ఏపీవో కురుమయ్య పాల్గొన్నారు.

### గ్రామాల్లో వెల్లివిరిసిన హరితోత్సవం

మదనాపురం, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి మొక్కలు నాటి నీరుపోశారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, పీహెచ్‌సీ డాక్టర్ భవాని, సర్పంచులు రాంనారాయణ, శ్రావణి, కురుమయ్య, శారద, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు వాసురెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాఠశాల విద్యార్థులను హరితహారం నర్సరీల వద్దకు తీసుకెళ్లి నర్సరీల నిర్వహణపై వివరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మంద భార్గవి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సర్పంచ్ శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ మతీన్, ఎంపీడీవో హుస్సేనప్ప, ఏపీవో నరేందర్, ఏపీఎం సావిత్రి, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాము పాల్గొన్నారు.

### అమరచింత మండలంలో..

అమరచింత, జూన్ 19: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట, పోలీస్‌స్టేషన్ వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, అమరచింత ఎస్సై శివనాగేశ్వర్‌నాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోపి, కమిషనర్ మహ్మద్‌ఖాజా, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

### ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, జూన్ 19 : మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సోమవారం హరితోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు హరితోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు.



వీపనగండ్లలో హరితోత్సవం నిర్వహిస్తున్న నాయకులు



పాన్‌గల్‌లోని రైతువేదిక ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి



మోజర్ల ఉద్యాన కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు



అమ్మాయిపల్లిలో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



గోపాల్‌పేటలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు



ఖిల్లాలో మొక్క నాటి నీరు పోస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మదనాపురం పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ